# హృదయంలో నిలబడే విగ్రహాలు

దేవుని కంటే ఎక్కువగా దేనిని ప్రేమిస్తామో అది మన హృదయంలో ఒక విగ్రహముగా నిలబడును.

దేవుని స్థానాన్ని తీసుకునే ప్రతిదీ ఒక విగ్రహముగా నిలబడును

దేవుడు మన జీవితంలో మొదటి స్థానాన్ని కోరుకుంటున్నాడు.

**నిర్గమకాండము *20:3***
**నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.**

విగ్రహారాధన అనగా దేవుని సంబంధించినది దొంగిలించడమే, పౌలు మనము పైనున్న వాటినే వెతకాలిఅని తెలియజేస్తున్నాడు.

**కోలస్సి *3 : 1 - 2***

***Col 3:1*** మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు.
***Col 3:2*** పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి;

మత్తయి సువార్త *6 : 19 - 20*

***Mat 6:19*** భూమిమీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు.

***Mat 6:20*** పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పై నను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు.

యేసే దాచబడిన విలువైన నిధి, ఇది ప్రకృతి సంబంధమైన ద్రుష్టికి కనబడదు.
మత్తయి *13 : 44*

***(Mat 13:44)*** పరలోకరాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచి పెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్లి, తనకు కలిగిన దంతయు అమ్మ ఆ పొలమును కొనును.

యేసయ్య అమూల్యమైన ముత్యము ఆయనను పొందు కొనుటకు కొరకు వున్నదంతయి వెలగా చెల్లించవచ్చును.

ప్రభులోనే బుద్ధి, జ్ఞనములు దాగివున్నాయి

కొలస్సి 2:3

బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి.

ప్రభువును ఎరుగుటయే నిత్యజీవము

యోహాను 17:3

అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును
ఎరుగుటయే నిత్య జీవము.

ప్రభువు సన్నిధిలో సంపూర్ణ సంతోషము ఆయన కుడి చేతిలో నిత్యమూ
సుఖములు కలవు.

కీర్తనలు 16:11

జీవమార్గమును నీవు నాకు తెలియజేసెదవు నీ సన్నిధిని
సంపూర్ణసంతోషము కలదు నీ కుడిచేతిలో నిత్యము సుఖములుకలవు.

దేవుని బిడ్డలు చాలాసార్లు ఈ జీవజాలమైన ఏసయ్యను కాక
లోకానుసారమైన జలములను దప్పిక తీర్చుకొనుటకు వెతకుదురు.

ఇవి నీరు నిలువని బద్దలైన తొట్లు

(Jer 2:13) నా జనులు రెండు నేరములు చేసియున్నారు, జీవజలముల ఊటనైన నన్ను విడిచి యున్నారు, తమకొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్ల నిలువని తొట్లను తొలిపించుకొనియున్నారు.

దేవుడు ప్రత్యర్థి లేని హృదయమును కోరుకుంటున్నాడు.

## హృదయంలో నిలబడే ఎనిమిది విగ్రహాలు.

1 . మానవ ప్రేమ ( ప్రేమికుడి లేక ప్రేమికురాలి)

2 . మనుషుని దయ దాక్షిణ్యం (దేవునికంటే మనిషి యొక్క ప్రశంశలకే జీవించుట)

3 . విజయములు, ఘనకార్యములు ( క్షయమైన కిరీటముకొరకు)

4 . పదవులు (దేవుని కంటే పదవులకు ఎక్కువగా ప్రేమించుట)

5 . ధనాపేక్ష ( దేవునికంటే ఎక్కువగా ధనమును ప్రేమించుట)

6 . ఆచారములు ( దేవుని ఆరాధించే పద్ధతిలో పారంపర్యాచారములు)

7 . చెడ్డ వారిని ఆదర్శముగా తీసుకొనుట (చెడ్డ నాయకులను ఆదర్శముగా పూజించుట)

8 . స్వకీయ మహిమ (దేవుని కొరకు కాక మనకొరకు మనుషులను సంపాదించుకొనుట)